క్లుప్తంగా

ఆక్రమిత స్థలం రెవెన్యూ స్వాధీనం


ప్రభుత్వ స్థలంలో నాటిన రాళ్లు

పెద్దతిప్పసముద్రం : ఆక్రమణకు గురైన ప్రభుత్వ కాలిబాట స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని వీఆర్వో రమణ గురువారం పేర్కొన్నారు. మండలంలోని కందుకూరులో సర్వే నంబర్ 1133/వన్ ఏ, టూ ఏలో కాలిబాటగా ఉన్న 23 సెంట్ల స్థలాన్ని తహసీల్దార్ శ్రీరాములు నాయక్ ఆదేశాల మేరకు సర్వేయర్ ద్వారా కొలతలు వేయించి స్వాధీనం చేసుకుని రాళ్లు నాటించామన్నారు. అయితే ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న స్థలంలో ఉన్న వ్యవసాయ బోరు, షెడ్డు విషయంపై ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోవాల్సి ఉందని వీఆర్వో పేర్కొన్నారు.

రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్‌కు వీడ్కోలు


సుబహాన్ సాహెబ్ దంపతులను సన్మానిస్తున్న ఆర్టీసీ అధికారులు

పీలేరు రూరల్ : పదవీ విరమణ పొందిన ఆర్టీసీ డ్రైవర్ వి.సుబహాన్ సాహెబ్ సేవలు ఆదర్శనీయని డిపో మేనేజర్ బి.నిర్మల అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపోలో పదవీ విరమణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్ దంపతులను దుశ్శాలువలు, పూల మాలలతో సత్కరించారు. అనంతరం డిపో మేనేజర్ మాట్లాడుతూ సుబహాన్ సాహెబ్ పీలేరు డిపోలో సుదీర్ఘంగా 33 సంవత్సరాలు పని చేసి డిపో అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ ధనుంజయలు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు సన్మానం


వెంకటరమణారెడ్డి దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కలికిరి: మండలంలోని కలికిరి గ్రామం రాజువారిపల్లికి చెందిన హెచ్‌ఎం వెంకటరమణారెడ్డి గురువారం ఉద్యోగ విమరణ పొందారు. ఈ సందర్భంగా కందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సహచర ఉపాధ్యాయులు వెంకటరమణారెడ్డి దంపతులను ఘనంగా సన్మానించి, శేష జీవితం సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయ వృత్తిలో వేలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి మంచి గుర్తింపు సాధించిన ఘనత హెచ్‌ఎం వెంకటరమణారెడ్డికి దుక్కుతుందని కొనియాడారు.

నవోదయకు ఎంపిక


పూజ

మదనపల్లె సిటీ: మదనపల్లె పట్టణం రెడ్డీస్‌కాలనీకి చెందిన భాస్కర్ నవోదయ కోచింగ్ సెంటర్ విద్యార్థిని దేవర పూజ నవోదయ 6వ తరగతికి ఎంపికైనట్లు డైరెక్టర్ భాస్కర్ తెలిపారు. పూజ కురవంకలోని మున్సిపల్ పాఠశాలలో 5వ తరగతి వరకు చదివింది. భాస్కర్ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ తీసుకుని ఎంపికైంది. పూజను ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయయులు అభినందించారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ


అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న తహసీల్దార్ శివకుమార్

పీలేరు రూరల్ : మండలంలోని గూడరేవుపల్లె అంగన్‌వాడీ కేంద్రాన్ని తహసీల్దార్ ఎం.శివకుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో వసతులు, పిల్లలకు అందిస్తున్న భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో సిబ్బంది సమయపాలన పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో హేమంత్ నాయక్, అంగన్‌వాడీ కార్యకర్త వసంత తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి


మాట్లాడుతున్న ఎయిడ్స్ కంట్రోల్ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వి.భాస్కర్

మదనపల్లె సిటీ : ఏఆర్‌టీ కేంద్రం, ఐసీటీసీలు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వి.భాస్కర్ అన్నారు. గురువారం జిల్లా ఆస్పత్రిలోని ఏఆర్‌టీ కేంద్రంలో ఐసీటీసీ, డీఎస్‌ఆర్‌సీ, ఎన్జీవో ప్రతినిధులతో సమీక్షా సమావేశం జరిగింది. ఐసీటీసీ కేంద్రంలో నమోదైన హెచ్‌ఐవి పాజిటివ్ కేసులు ఎఆర్‌టి కేంద్రంలో నమోదు చేయించాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్‌టీ మెడికల్ ఆఫీసర్లు హుమయూన్ బాషా, మేఘన, ఐసీటీసీ కౌన్సిలర్లు జయకుమార్, చంద్రమోహన్, పుల్లయ్యనాయుడు, దీప్తి, లోకేష్, ఆనంద్, ఎన్జీవోల ప్రతినిధులు పురుషోత్తం, శ్రీనివాసులు, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలన మళ్లీ రావాలి

- బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమంలో స్పందిస్తున్న ప్రజలు


తంబళ్లపల్లె : బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీపై ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు

బి.కొత్తకోట : 'జగన్ పాలనలో ఇబ్బందులు పడలేదు, పేదలకు ఆర్థిక భరోసా ఇచ్చి అండగా నిలిచారు, పోయిన ఐదేళ్లు ఏ కష్టమూ పడలేదు. మళ్లీ జగన్ పాలన రావాలి' అంటూ గ్రామస్తులు కోరుకుంటున్నారు. మండల పరిధి గుమ్మసముద్రం, వేమిలేటికోట పంచాయతీల్లోని పల్లెల్లో గురువారం బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ఇంటింటా నిర్వహించారు. బాబు ఇచ్చిన ఎన్నికల హామీలు అమలయ్యాయా, మీ ఇంటికి పథకాల లబ్ధి చేకూరిందా, ఎంత చేకూరింది, జగన్ పాలనలో కలిగిన లబ్ధి కూటమి పాలనలో కలిగిందా, ఏడాది పథకాల మోసంతో ఎంత నష్టపోయారు అన్న వివరాలతో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రజలకు వివరించారు. దీనిపై గ్రామస్తులు స్పందిస్తూ జగన్ పాలన ప్రయోజనాలను గుర్తుకు తెచ్చుకున్నారు. కష్టకాలంలోనూ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని గ్రామస్తులే తమకు కలిగిన ప్రయోజనాన్ని వివరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగన్నగారి ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ రామచంద్ర మాట్లాడుతూ మండలంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు. ఏడాది కూటమి పాలనకే ఈ స్థాయిలో ప్రజా వ్యతిరేకత మూటకట్టుకున్న ప్రభుత్వం మరొకటి లేదన్నారు. అధికారం కోసం హామీలిచ్చి వాటిని అమలు చేయకుండా మోసం చేయడం ద్వారా చంద్రబాబు పచ్చి అవకాశవాద రాజకీయ నాయకుడిగా ప్రజల్లో ముద్ర పడ్డారన్నారు. అందుకనే ప్రజల్లో మార్పు వచ్చింది, ప్రతి ఇంట జగన్ పాలనలో జరిగిన మంచి ఇప్పుడు గుర్తుకు వస్తోంది, అదే మంచి జరగాలంటే మళ్లీ జగన్ పాలన రావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు మారెడ్డి రవికుమార్‌రెడ్డి, జి.చంద్ర, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు సాంబశివ, మండల ప్రధానకార్యదర్శి సుబ్బారెడ్డి, కోఆప్షన్ నాసిర్, నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ రెడ్డిహరి, ఎర్రదొడ్డి దేవేంద్రరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సదాశివరెడ్డి, శశిభూషణ్ రెడ్డి, ఇ.వెంకటరమణ, రవి, నరసింహారెడ్డి, ఎం.నరేష్, టి.రఘు, ఎం.చిన్నరెడ్డెప్ప, ప్రభాకర్, బి.సంతోష్‌కుమార్, వై.శ్రీనివాసులు, విష్ణుకుమార్‌రెడ్డి, ఎస్.శ్రీనివాసులు, వి.ప్రభాకర, కృష్ణమూర్తి, ఆనంద్, మల్లికార్జున, లక్ష్మన్న, కాశింసాబ్ పాల్గొన్నారు.

రైతన్నను దగా చేసిన కూటమి ప్రభుత్వం

తంబళ్లపల్లె : ఆరుగాలం కష్టించి ఆహార ఉత్పత్తులను పండించి దేశానికే పట్టెడు అన్నం పెట్టే రైతులను కూటమి ప్రభుత్వం నిలువునా ముంచి దగా చేసిందని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సురేంద్రనాథ్ తెలిపారు. మండలంలోని కోటకొండ,ఎగువసుగాలితండా, కుక్కరాజుపల్లె, రెడ్డికోట గ్రామ పంచాయతీల్లోని పలు పల్లెల్లో బాబు ష్యూరిటీ– మోసం గ్యారంటీ రీ కాలింగ్ చంద్రబాబు మానిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహించారు. జగనన్న పాలనలో మే నెలలోనే వైఎస్సార్ రైతుభరోసా ద్వారా పెట్టుబడి సాయం అందించేవారన్నారు. ఇప్పటి కూటమి ప్రభుత్వం ఏడాది కాలం కావస్తున్నా రైతు గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఒకవైపు సకాలంలో వర్షాలు లేక, అప్పులు చేసి కొందరు సాగు చేస్తే, మరికొందరు ఖరీఫ్ సాగు చేయలేకపోయారన్నారు. పండించిన పంటలకు సైతం గిట్టుబాటు ధరలు లేక అన్ని విధాలుగా అన్నదాత కుదేలైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ అనసూయమ్మ, వైఎస్ ఎంపీపీ కరీమ్, మండల పార్టీ కన్వీనర్ చౌడేశ్వర్, సర్పంచులు అరుణమ్మ, తులసమ్మ,మౌలాలీ, వైఎస్సార్‌సీపీ నాయకులు భార్గవరెడ్డి, కిషోర్‌రెడ్డి, కోటిరెడ్డి,శివారెడ్డి, వెంకటరెడ్డి, పద్మానాభరెడ్డి, తాళ్ల చంద్రశేఖర్, శంకర్‌నాయక్, మండ్యంవారిపల్లె మల్లికార్జున, నరసింహారెడ్డి, చాయాపతిరెడ్డి, కొటకొండ మల్లికార్జున, రామాంజులునాయక్, నరసింహులునాయక్, బావాజాన్, హరినాథ్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, పెద్దశేఖర్‌రెడ్డి, ఉప్పు రెడ్డికుమార్, రెడ్డికోట రామస్వామి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

బాబు హామీలన్నీ గాలిమాటలే !

పెద్దతిప్పసముద్రం : అధికారం కోసమని చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ గాలి మాటలుగా మారాయని ఎంపీపీ మహమూద్, మండల కన్వీనర్ కొట్టి మల్లికార్జున, జెడ్పీటీసీ ఉంగరాల శివన్న, వైస్ ఎంపీపీ పట్టిరిక శోభా శంకర్ అన్నారు. తంబళ్ళపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ నాయకులు బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం మడుమూరు, రంగసముద్రం, రాపూరివాండ్లపల్లి పంచాయతీల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పీటీఎం నుంచి మడుమూరు మీదుగా రంగసముద్రం క్రాస్ రోడ్డు వరకు అధ్వానంగా ఉన్న మట్టి రోడ్డును జగనన్న పాలనలో రూ.3.50 కోట్లతో 7.70 కిలోమీటర్ల వరకు తారు రోడ్డు వేయించిన ఘనత మన ఎమ్మెల్యేదేనని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను సంక్షేమ పథకాల ద్వారా ఆదుకోవడంలో తీవ్రంగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరత్నమ్మ, ఎంపీటీసీలు పద్మావతి, సుజాత, వాటర్‌షెడ్ చైర్మన్ శ్రీనివాసులురెడ్డి, నాయకులు కల్లేగారి మంజు, భాస్కర్‌నాయుడు, ఆనంద్‌రెడ్డి, గిరిస్వామి, ఆదిరెడ్డి, మోపూరి వెంకట్రమణారెడ్డి, రమేష్‌నాయుడు, సుబ్రమణ్యం, రామిరెడ్డి, గిరి, షేర్వా, ఆసిఫ్, నారాయణస్వామి, చలపతి, రామిరెడ్డి, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.


బి.కొత్తకోట : క్యూఆర్ కోడ్ పత్రంతో అభిప్రాయాలు తెలుసుకుంటున్న నేతలు


పెద్దతిప్పసముద్రం : మేనిఫెస్టో క్యూర్ కోడ్ ఆవిష్కరిస్తున్న నాయకులు

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వీఆర్‌ఎస్‌ఎస్ నాయకులు

మదనపల్లె రూరల్ : వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల నాలుగో తేదీ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో చలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా వాల్మీకులను ఎస్టీలో చేరుస్తామంటూ రాజకీయ నాయకులు మోసం చేస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు తాము అధికారంలోకి రాగానే వాల్మీకులను ఎస్టీల్లో చేరుస్తామని హామీ ఇచ్చి ఇప్పటికి ఏడాది గడుస్తున్నా ఆ ఊసే ఎత్తలేదన్నారు. అయితే తాము అసెంబ్లీలో ఎస్టీ బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపామని, అక్కడ బిల్లు పాస్ కావాల్సిందని టీడీపీ పెద్దలు చెబుతున్నారన్నారు. అయితే కేంద్రం ఎందుకు ఎస్టీ బిల్లును పునరుద్ధరణ చేయడం లేదో తెలుసుకుంటామన్నారు. ప్రస్తుతం పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న దృష్ట్యా ఈనెల 4వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో అన్ని రాష్ట్రాల వాల్మీకులతో కలిసి మహా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమానికి పెద్దసంఖ్యలో వాల్మీకులు తరలివచ్చి తమ హక్కుల సాధన కోసం పోరాడాలని పేర్కొన్నారు.

ఢిల్లీలో తమకు సానుకూల స్పందన రాకపోతే తిరిగి విజయవాడలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి విజయ మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు తరిగొండ రఘు, నియోజకవర్గ గౌరవాధ్యక్షులు డేగల రామకృష్ణ, కట్టుబావి మధు, ప్రొద్దుటూరు కమలాకర్, పసుపులేటి సూరి, మేకల భరత్, మేకల గుర్రప్ప, టి.శంకర తదితరులు పాల్గొన్నారు.

నేలమల్లేశ్వరస్వామి ఆలయంలో పునఃప్రతిష్ట

- 2 నుంచి 4 వరకు వేడుకలు


విశేష అలంకరణలో శ్రీ యోగనేలమల్లేశ్వరస్వామి (ఫైల్)


నిర్మాణం పూర్తయిన శ్రీ నేలమల్లేశ్వరస్వామి అంతరాలయంతోపాటు గర్భాలయాలు

నిమ్మనపల్లె : మండలంలోని ప్రసిద్ధ స్వయంభు శైవాలయం శ్రీ నేలమల్లేశ్వరస్వామి ఆలయంలో యోగ నేలమల్లేశ్వరస్వామి వారి కలాన్యాస శిఖర జీవధ్వజ ప్రతిష్టాసహిత శ్రీ కామేశ్వరి, శ్రీ మహా గణపతి పునః ప్రతిష్ట మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు ఆగస్టు రెండో తేదీ శనివారం నుంచి నాలుగో తేదీ సోమవారం వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో మంజుల తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన కోటి రూపాయల నిధులతో ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా మూడు గర్భాలయాలు స్వామివారి అంతరాలయ నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. పునప్రతిష్ట కార్యక్రమాలు అనంతపురం శ్రీ శివ కోటి మహాలక్ష్మి పీఠాధిపతులు శ్రీ అప్పస్వామి చేతుల మీదుగా జరుగుతాయన్నారు. రెండో తేదీ శనివారం 8 గంటలకు మహా గణపతి పూజతో ఈ కార్యక్రమం ప్రారంభమై, 3వ తేదీ ఆదివారం శిఖర కలశ స్థాపన, జీవ ధ్వజస్తంభ ప్రతిష్ట జరుగునన్నానరు. 4వ శ్రీ నేల మల్లేశ్వర స్వామి వారి కలాన్యాసం, శ్రీ మహా గణపతి శ్రీ కామేశ్వరి అమ్మవారి పునః ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవం నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం 11 గంటలకు శ్రీ కామేశ్వరీ సమేత నేలమల్లేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం ఉంటుందన్నారు. మూడు రోజులపాటు మదనపల్లికు చెందిన గుత్తా హరికృష్ణ, కుటుంబ సభ్యులచే అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలన్నారు.

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి


డి.వెంకటాచారి దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

కలకడ : విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు డి.వెంకటాచారి కృషి చేశారని మండల విద్యాశాఖ అధికారులు మునీంద్రనాయక్, రామచంద్రారెడ్డిలు అన్నారు. గురువారం కలకడ మండలం కె.బాటవారిపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వెంకటాచారి పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆయనకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చెంగల్‌రాయుడు, శ్రీరాములు, సురేంద్రవర్మ, హెచ్‌ఎంలు వెంకటాద్రినాయుడు, శ్రీనివాసులు, శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి హామీ

ప్రధానోపాధ్యాయులు డి.వెంకటాచారి వద్ద విద్యను అభ్యసించిన నాటి విద్యార్థి గాలి శ్రీనివాసులు విదేశాలలో స్థిరపడి నేడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాలలో రాణించడానికి నాటి ఉత్తమ విద్య ఆధారమని తాను చదివిన కె.బాటవారిపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు హెచ్‌యం వెంకటాచారి సూచన మేరకు రూ.5 లక్షల వరకు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై లాఠీచార్జీ అమానుషం


పోలీసుల లాఠీచార్జీని ఖండిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

తంబళ్లపల్లె : నెల్లూరులో గురువారం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలో ఆయనను చూసేందుకు వెళ్లిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై పోలీసుల లాఠీచార్జీ అమానుషమని, ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టని వైఎస్సార్‌సీపీ శ్రేణులు ముక్తకంఠంతో ఖండించారు. జగనన్న ఐదేళ్లపాటు ప్రజారంజన పాలన అందించారన్నారు. పేదల అభివృద్ధికి సంక్షేమ పథకాలతో ఆదుకున్న మహోన్నత వ్యక్తన్నారు. నేటికి పేదల గుండెల్లో ఆయనపై అభిమానం చెరగని ముద్రగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా జగన్‌పై ఉన్న అభిమానం ఎవరితరం కాదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రజలకు మంచి పాలన అందించాలన్నారు. ఈ సంఘటనలతోనే కూటమి ప్రభుత్వం పతనానికి నాంది పలికిందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ చౌడేశ్వర్, పద్మశాలి మాజీ డైరెక్టర్ సురేంద్రనాథ్, నారాయణరెడ్డి, కోటిరెడ్డి, శంకర్‌నాయక్, వైస్‌ఎంపి కరీమ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం గాలికి వదలి కేసులపై శ్రద్ధ


నరసింహారెడ్డి

కలకడ : కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి, ప్రత్యర్థులపై కేసులు నమోదు చేయడంపైనే ప్రత్యేక శ్రద్ధ పెడుతోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రావుల నరసింహారెడ్డి అన్నారు. గురువారం కలకడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కూటమి నేతలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని, కేవలం సూపర్ సిక్స్ అయినా అమలు చేస్తారా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ఆధారాలు చూపకుండానే అక్రమ కేసులో ఎంపీ పీవీ మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేయడం వెనుక.. వారి కుటుంబంపై ఉన్న అక్కసు బయటపెట్టినట్లు తెలుస్తోందన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని, మనం అందరం ప్రజాస్వామ్యంలో ఉన్నామని గుర్తు పెట్టుకోవాలన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన ఉండాలి


నిమ్మనపల్లె : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ రమేష్‌బాబు


బి.కొత్తకోట : సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు

నిమ్మనపల్లె : సమాచారహక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీఓ రమేష్‌బాబు అన్నారు. గురువారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలోని వివిధ శాఖలకు సంబంధించి ప్రజలు ఎవరైనా సమాచారం కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సమాచార హక్కు చట్టం కింద ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు అధికారికంగా సమాచారం అందించాలన్నారు. సంబంధిత అధికారి నిర్లక్ష్యం చూపితే దరఖాస్తుదారుడు అప్పిలేట్ అధికారికి ఫిర్యాదు చేయవచ్చన్నారు. అధికారులు నిర్లక్ష్యం చూపితే రూ.25 వేల జరిమానా కమిషనర్ విధిస్తారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ బాలరాజు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా అమలు

బి.కొత్తకోట : సమాచార హక్కు చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని ఎంపీడీఓ కృష్ణవేణి కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ చట్టరూపమైన సమాచార హక్కు చట్టం అమలు విషయంలో నిబంధనలు పాటించాలన్నారు. దీనిపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం, జాప్యం చేయరాదని సూచించారు. పటిష్ట అమలుపై దృష్టి పెట్టి, లోపాలను సరి చేసుకునేందుకు కృషి చేయాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

బి.కొత్తకోట: దళితవాడలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని ఎంఈఓ ఆర్.రెడ్డిశేఖర్ అన్నారు. గురువారం మండలంలోని గట్టు దళితవాడలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు. హాజరైన అధికారుల ఎదుట తమ సమస్యలను విన్నవించుకున్నారు. సశ్మాన వాటిక స్థలానికి సర్వే నిర్వహించాలని, ఉపాధి నీటితొట్టెలు నిర్మించాలని, రహదారి సమస్య తీర్చాలని కోరగా వీటిపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఆర్ఐ వీరాంజనేయులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఆదాయం ఫుల్.. సౌకర్యాలు నిల్

- తాత్కాలిక గదుల్లో నడుస్తున్న కార్గో


రేకుల గదిలో ఏర్పాటు చేసిన కార్గో గది


కార్గో గది బయటే ఉంచిన పార్శిల్స్

మదనపల్లె సిటీ : ఆర్టీసీకి మంచి ఆదాయం తెస్తున్న కార్గో తాతాక్కలిక భవనంలో నడుస్తుంది. ఇరుకు గదులతో పాటు పార్శిల్స్ ఎక్కడ పెట్టాలన్నా ఇబ్బందిగా ఉంది. మదనపల్లె ఆర్టీసీ–2 డిపో పరిధిలో కార్గో కార్యాలయం ఉంది. డిపో గ్యారేజీ వద్ద ఓ చిన్న రేకుల గదిలో దీన్ని ఏర్పాటు చేశారు. పక్కనే రేకుల గదిలో పార్శిల్స్ ఉంచుతున్నారు. జిల్లాలోనే మదనపల్లె–2 డిపో పరిధిలోని కార్గోకు ప్రతి నెల సుమారు రూ.25 లక్షలకుపైగా ఆదాయం వస్తోంది. జిల్లాలో కార్గో ఆదాయంలో మొదటి స్థానంలో ఉంది. ఇక్కడి నుంచి హైదరాబాదు, విజయవాడ, తిరుపతి, చెన్నైతో పాటు పలు ప్రాంతాల్లో కార్గో ద్వారా వస్తువులు సరఫరా చేస్తున్నారు. అయితే పార్శిల్స్ ఉంచడానికి గదులు లేకపోవడంతో కార్గో గది ముందే ఉంచుతున్నారు. దీంతో పాటు పార్శిల్స్ డెలివరీ గది కూడా శిథిలావస్థకు చేరుకుంది. పార్శిల్స్ పెట్టుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే పార్శిల్స్ తడిసిపోతున్నాయి. కార్గోకు కొత్త భవనం నిర్మించి పార్శిల్స్‌కు భద్రత ఏర్పాటు చేయాలని వినియోగదారులు కోరుతున్నారు. ఈ విషయమై డీఎం–2 అమరనాథ్ మాట్లాడుతూ కార్గో కొత్తభవనం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామన్నారు. త్వరలో కొత్త భవనం నిర్మిస్తామన్నారు.

పోలీసుస్టేషన్ తనిఖీ


రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ మహేంద్ర

మదనపల్లె రూరల్ : మదనపల్లె వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌ను డీఎస్పీ మహేంద్ర గురువారం తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. కేసుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రోడ్డు సేఫ్టీ, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్స్ తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. కేసుల పరిష్కారంలో ఎస్ఐలు చొరవచూపాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సీఐ రామచంద్ర, ఎస్.ఐలు అన్సర్‌బాషా, వెంకటశివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి


కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కలికిరి(వాల్మీకిపురం): వినియోగదారులకు మెరుగైన సేవలందించి మంచి గుర్తింపు పొందాలని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. వాల్మీకిపురం పట్టణానికి చెందిన వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు బండారు రాజాబాబు ఏర్పాటు చేసిన ఎస్‌ఎల్‌ఎస్ కన్సల్టెన్సీ కార్యాలయాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేసే వృత్తిలో నిబద్ధత, నిజాయితీ కలిగి ఉండి ప్రజల మన్ననలు పొందాలన్నారు. అలాగే వాల్మీకిపురం పట్టణ పరిధిలోని నాయక్ వీధికి చెందిన దేవళం శంకర నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమాలలో వైఎస్సార్‌సీపీ పంచాయతీ రాజ్ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు బిడ్డల కేశవరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ పులి శివకుమారొరెడ్డి తదితరులు ఆయన వెంట పాల్గొన్నారు.

వెలుగు పాఠశాల సందర్శన


వెలుగు పాఠశాల వద్ద మాట్లాడుతున్న కేజీబీవీ ఉపాధ్యాయురాలు

మదనపల్లె సిటీ : స్థానిక అమ్మచెరువుమిట్టవద్ద నున్న వెలుగు ప్రత్యేక పాఠశాలను గురువారం కేజీబీవీ విద్యాలయ ఉపాధ్యాయులు సందర్శించారు. శిక్షణా కార్యక్రమంలో భాగంగా పాఠశాలను సందర్శించి అక్కడ అందుతున్న సేవలు చూశారు. దివ్యాంగ విద్యార్థులకు బోధన,వృత్తి విద్య కోర్సులు అడిగి తెలుసుకున్నారు. రోజువారి పట్టిక వివరాలు, పాఠశాల కార్యకలాపాలు గురించి ప్రిన్సిపాల్ లీనా కుమారి వివరించారు. ప్రత్యేక పాఠశాల విద్యార్థుల నృత్యప్రదర్శనలు, ఆటలు, ఇతర ప్రతిభను చూసి ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో రిసోర్సుపర్సన్లు పి.మహమ్మద్‌ఖాన్, కరుణాకర్, రంగారెడ్డి, వెలుగు కార్యదర్శి ఉదయమోహన్‌రెడ్డి , కన్వీనర్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు పరిశీలన


డంపింగ్‌యార్డును పరిశీలిస్తున్న ఎంపీడీఓ రమేష్‌బాబు

నిమ్మనపల్లె : మండలంలోని సామకోటవారి పల్లె డంపింగ్‌యార్డు (సంపద తయారీ కేంద్రం)ను ఎంపీడీఓ రమేష్‌బాబు పంచాయతీ కార్యదర్శి నౌరీన్ తస్లీమాతో కలిసి తనిఖీ చేశారు. చెత్త సేకరణ, తరలింపు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం సచివాలయానికి వెళ్లి పీ–4సర్వే తనిఖీ చేసి సచివాలయ సిబ్బందికి సూచనలు అందించారు.

విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలి


సమావేశంలో మాట్లాడుతున్న హెడ్ కానిస్టేబుల్ దశరథ

కలకడ : విద్యార్థులు మత్తు పదార్థాలకు, సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని హెడ్‌కానిస్టేబుల్ దశరథ అన్నారు. గురువారం మండలంలోని కలకడ ఆదర్శపాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు, పోక్సో చట్టం గురించి తెలియజేశారు. గంజాయి, సైబర్‌నేరాలు, బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను మహిళా పోలీస్ కల్పన తెలియజేశారు. మహిళలకు భద్రతగా శక్తి యాప్ సెల్‌ఫోన్‌లో ఫీడ్ చేసుకోవాలని సూచించారు. ఆ పాఠశాల ప్రిన్సిపాల్ గోవిందు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.